క్లుప్తంగా

పల్లె దవాఖానాల్లో కానరాని జెండా పండుగ



జెండా ఎగురవేయని నెమ్మికల్లు పల్లె దవాఖాన

ఆత్మకూర్(ఎస్) : మండలంలోని పల్లె దవాఖానాలలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించలేదు. భారత స్వాతంత్ర్య వేడుకల నిర్వహణలో వైద్యసిబ్బంది నిర్లక్ష్యం వహించడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

లోతట్టు ప్రాంతాల పరిశీలన



వరద ఉధృతిని పరిశీలిస్తున్న కమిషనర్

సూర్యాపేట అర్బన్ : సూర్యాపేట పట్టణం 8వ వార్డు కుసుమవారిగూడెం పరిధిలోని సూర్యాపేట – మిర్యాలగూడ రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీటిని మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి శుక్రవారం పరిశీలించారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, దిడ్ల రంజిత్ కుమార్, వార్డు ఆఫీసర్ యశ్వంత్, జవాన్ సినేపల్లి శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

తిరుమలగిరి : తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను శుక్రవారం ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించారు. తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బుక్కా లక్ష్మయ్య రూ.5.56 లక్షల విలువైన 20 కంప్యూటర్లను ప్రభుత్వ పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దామెర శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతినరేష్, శేఖర్, శ్రీనివాస్, తాటిశెట్టి రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

అర్వపల్లి : కొమ్మాల ఎస్సీకాలనీలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ పలువురు నాయకులు శుక్రవారం అర్వపల్లిలో ఎమ్మెల్యే సామేల్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల 20, 21 తేదీలలో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఫలహార బండ్ల ప్రదర్శన



ఊరేగింపుగా వెళ్తున్న బండ్లు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి ఫలహార బండ్ల ప్రదర్శనను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందంగా అలంకరించిన ట్రాక్టర్లు, ఆటోలు, ఇతర వాహనాలతో గ్రామ దేవతల ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు జరిపారు.

సీతారాం ఏచూరికి నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

చివ్వెంల : అఖిల భారత సీపీఎం మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి జయంతి వేడుకలను శుక్రవారం సీపీఎం సూర్యాపేట వాణిజ్య భవన్ శాఖ ఆధ్వర్యంలో దురాజ్‌పల్లి శివారులోని వివేకానంద వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి లక్ష్మీనారాయణ, సీనియర్ జర్నలిస్ట్ వజ్జే వీరయ్య, సీపీఎం నాయకుడు కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దండు మైసమ్మ ఆలయ ఉత్సవాలు

ఆత్మకూర్(ఎస్) : నెమ్మికల్‌లో శ్రీదండు మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠ ద్వితీయ వార్షికోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం పూజలు, మూలమంత్ర హోమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ట్రాక్టర్‌పై ఉంచి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, ఈఓ కుశలయ్య, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ పచ్చిపాల వెంకన్న, నాయకులు గోపగాని రవి, వీరబోయిన సతీష్, భరత్, డైరెక్టర్లు ఎరుకల సర్వయ్య, బోర రాంమల్లు, రాజు, రాంబాబు, విజయలక్ష్మి, రేణుక, సునీత, లక్ష్మి, రాంరెడ్డి, బాలరాజు, శ్రీను, లక్ష్మయ్య, పేరం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు



సూర్యాపేట టౌన్ : జిల్లా పోలీస్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ



జెడ్పీ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్



భానుపురి : జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



తిరుమలగిరిలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

సూర్యాపేట : సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నరసింహ, మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రాంబాబు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తెలంగాణ జన సమితి కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీశారద జాతీయ జెండాలను ఎగురవేశారు. తిరుమలగిరిలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే సామేల్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. తుంగతుర్తిలోని జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి ఎండీ గౌస్ పాషా జెండా ఎగురవేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో చైర్మన్ వంగవీటి రామారావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



కలెక్టరేట్‌లో చివ్వెంల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న మంత్రి ఉత్తమ్



సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు



కలెక్టరేట్‌లో వేడుకలకు హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు



సూర్యాపేట : పరేడ్‌లో పాల్గొన్న పోలీసులు, విద్యార్థులు



సూర్యాపేట : ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో..



సూర్యాపేట : బీజేపీ కార్యాలయంలో..



భానుపురి : జిల్లా వ్యవసాయ కార్యాలయంలో..



భానుపురి : జిల్లా గ్రంథాలయంలో..



మద్దిరాల : విద్యార్థుల ప్రదర్శన..



చివ్వెంల : తహసీల్దార్ కార్యాలయంలో..



ఆత్మకూర్(ఎస్) : ఏపూరులో ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు



అర్వపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..



నూతనకల్ : వ్యవసాయ క్షేత్రంలో జెండా ఎగురవేస్తున్న రైతులు



తిరుమలగిరి : మార్కెట్ కార్యాలయంలో..



తుంగతుర్తిలోని జూనియర్ సివిల్ కోర్టులో జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి



నూతనకల్ : ఎంపీడీఓ కార్యాలయంలో..



సూర్యాపేట : క్లాత్ మర్చంట్స్ సంఘం ఆధ్వర్యంలో..



నాగారం : తహసీల్దార్ కార్యాలయంలో..



పెన్‌పహాడ్ : ఎంపీడీఓ కార్యాలయంలో..



తిరుమలగిరి : తహసీల్దార్ కార్యాలయంలో..



అర్వపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నూతనకల్ : మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల్లో అలరించారు.

చివ్వెంల : ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాలలో శుక్రవారం శ్రీ క్రిష్టాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణుడు, గోపికల వేషధారణల్లో ఆకట్టుకున్న విద్యార్థులకు ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వరదారెడ్డి బహుమతులు అందజేశారు.



నూతనకల్: ఉట్టి కొడుతున్న విద్యార్థులు



చివ్వెంల : శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల్లో విద్యార్థులు

మలిదశ ఉద్యమ జ్వాల.. శ్రీకాంతాచారి



తుంగతుర్తిలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

తుంగతుర్తి : తెలంగాణ రాష్ట్ర సాధనలో మలి దశ ఉద్యమ జ్వాల శ్రీకాంతాచారి అని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుండగాని రాములుగౌడ్ అన్నారు. శుక్రవారం శ్రీకాంతాచారి జయంతిని పురస్కరించుకొని తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మ బలిదానం చేసి తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు శ్రీకాంతాచారి అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోపగాని రమేష్, గోపగాని శ్రీను, మట్టిపల్లి వెంకట్, వెంకన్న, ఈరోజి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ

సూర్యాపేట : కుడకుడ సెంటర్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని మిట్టకోల సతీష్‌కుమార్ గురువారం ఆవిష్కరించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ పోరాటంలో లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేదన్నారు. కార్యక్రమంలో విడమ్ శరత్, కోశాధికారి మిట్టకోల మధుబాబు, యువజన అధ్యక్షుడు వెంకటేష్, కేతం రమేష్ పాల్గొన్నారు.



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రోత్సాహకాలు

సూర్యాపేటటౌన్ : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు, అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివి ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ నగదు పురస్కారాలు అందజేశారు. ఒక్కొక్కరికి రూ.10వేల నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌లో పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు హెచ్ఎం కుంభం ప్రభాకర్, ఉపాధ్యాయుడు కూరపాటి రవీందర్ నగదు ప్రోత్సాహకం అందించారు.

సైకిళ్లు అందజేత..

కొమ్మాల జెడ్పీహెచ్ఎస్‌లో నలుగురు పేద విద్యార్థులకు ఎస్ఆర్‌బి అనంతుల విక్రమ్ సైకిళ్లను బహూకరించారు. అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు హెచ్ఎం విజయలక్ష్మి ఆర్థికసాయం అందజేశారు.

ఆత్మకూర్(ఎస్) : ఏపూరు జెడ్పీహెచ్ఎస్‌లో గతేడాది పది ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శుక్రవారం రిటైర్డు ఉపాధ్యాయుడు జానిమియా, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగె లింగయ్య నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.

సూర్యాపేట : మండల పరిధిలోని టేకుమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిటైర్డు ఉపాధ్యాయురాలు వర్దెల్లి పద్మలీల విద్యార్థులకు శుక్రవారం రూ.10వేల విలువైన క్రీడా దుస్తులను అందజేశారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మైక్‌సెట్, సౌండ్ బాక్సులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండాల మురళీధర్, ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, ప్రిన్సిపాల్ మృత్యుంజయ పాల్గొన్నారు.



సూర్యాపేట టౌన్ : విద్యార్థినికి నగదు పురస్కారం అందజేస్తున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



అర్వపల్లి : తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు నగదు అందిస్తున్న ఉపాధ్యాయులు



సూర్యాపేట : క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న రిటైర్డు ఉపాధ్యాయురాలు పద్మలీల



అర్వపల్లి : కొమ్మాల జెడ్పీహెచ్ఎస్‌లో సైకిళ్లను పంపిణీ చేస్తున్న హెచ్ఎం శేఖర్



తిరుమలగిరి : మైక్‌సెట్, సౌండ్ బాక్సులను పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

సంక్షిప్త సమాచారం

కుక్కల దాడిలో గాయాలు

తుంగతుర్తి : మండల కేంద్రంలో ఐసీడీఎస్ కార్యాలయంలో పని చేస్తున్న ఏగూరి సంతోషి శుక్రవారం స్వాతంత్ర్య వేడుకలకు హాజరుకావడానికి ఉదయం కార్యాలయానికి వెళ్తుండగా.. కుక్కలు ఒక్కసారిగా ఆమెపై దాడి చేశాయి. దీంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను చికిత్స నిమిత్తం తుంగతుర్తి ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ దయానందం, సీడీపీఓ శ్రీజ ఆస్పత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు.

పంట పొలాల సందర్శన

అర్వపల్లి : పీఎంశ్రీ పథకంలో భాగంగా అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్ యూత్, ఎకో క్లబ్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ శివారులోని పంట పొలాలను సందర్శించారు. వ్యవసాయం ప్రాధాన్యతపై ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం విజయలక్ష్మి, ఏపీసీ చైర్‌పర్సన్ సునీత పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి సీఎం రేవంత్‌రెడ్డి

తుంగతుర్తి : రైతుల పక్షపాతి సీఎం రేవంత్‌రెడ్డి అని డీసీసీబీ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. సహకార సంఘాల పదవి కాలాన్ని పొడిగించిన సందర్భంగా శుక్రవారం సింగిల్ విండో కార్యాలయంలో సీఎం, మంత్రులు, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

మహాసభను జయప్రదం చేయాలి

నాగారం : తుంగతుర్తిలో సెప్టెంబర్ 1న జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతల మల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.